క్లుప్తంగా

అనుచిత వ్యాఖ్యలు సరికావు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుడు వినయ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. మామిడిపల్లిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యేపై దుర్భాషలాడితే ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలను అవమానించినట్లేనన్నారు. ఇప్పటికైన వినయ్‌రెడ్డి బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. నాయకులు కలిగోల గంగాధర్, పాలెపు రాజు, జెస్సు అనిల్, పోల్కం వేణు, కలిగోట ప్రశాంత్, యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం తహసీల్దార్ ఆనంద్, ఎంపీడీవో శ్రీనివాసరావు తనిఖీ చేశారు. కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న భోజన మెనూ చార్టును, సరుకులను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం జీపీ కార్యాలయంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు.

అరుణాచలం క్షేత్రానికి బస్సు సౌకర్యం

ఆర్మూర్‌టౌన్: అరుణాచలం గిరి ప్రదక్షిణ యాత్ర కోసం ఆర్మూర్ డిపో నుంచి ఈనెల 13 న బస్సు బయలుదేరనున్నట్లు డిపో మేనేజర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్ర వారం మధ్యాహ్నం 3గంటలకు బస్సు బయలుదేరి అరుణాచలం కాణిపాకం, వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్, అలంపూర్ జోగులాంబ ఆ లయం వరకు కొనసాగుతుందని, ఆ తరువాత ఆర్మూర్‌కు చేరుకుంటుందన్నారు. పెద్దలకు టికెట్ రూ. 4200, పిల్లలకు, రూ.3400 ఉందన్నారు. ఆసక్తిగల భక్తులు ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌లో ముందస్తు టికెట్ తీసుకోవాలన్నారు.

సుంకినిలో పశువైద్య శిబిరం



రుద్రూర్: పోతంగల్ మండలం సుంకిని గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశువులకు గర్భకోశ చికిత్సలు చేశారు. కోటగిరి ఉమ్మడి మండల పశు వైద్యాధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. కృత్రిమ గర్భధారణ వల్ల మేలు జాతి దూడలు జన్మిస్తాయని అన్నారు. కృత్రియ గర్భధారణ కరపత్రాలను విడుదల చేశారు. ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు, మాజీ సర్పంచ్ మాదవరావ్, వెటర్నరి సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



బోధన్: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిక్షణకు క్షేత్రస్థాయిల్లో విధులు నిర్వర్తించే అధికారులు చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమ్మయ్య, శ్యాంరావు పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం డివిజన్‌స్థాయి పోలీస్, ఫారెస్టు, ఎక్సైజ్ శాఖ అధికారులకు చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. సీఐలు వెంకట నారాయణ, కృష్ణ, ఎస్సై సాయన్న, అటవీశాఖ అధికారులు గంగాధర్, ఎక్సైజ్ శాఖ ఎస్సై జలీలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బాల్కొండ: ముప్కాల్‌లో భూదేవి ఇండోర్ స్టేడియం నిర్వహణ కోసం శనివారం ముప్కాల్ స్పోర్ట్స్ అథారిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా అంజయ్య, అధ్యక్షుడిగా గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా చిల్క దినేష్, కోశాధికారిగా కంచు నరేష్, ఉపాధ్యక్షులుగా సుంకరి ప్రదీప్, ఎర్ర హరీష్, సంజీవ్ థామస్, గద్దల గంగారాం, సహకార కార్యదర్శులుగా గంగారాజు, లోక సుభాష్, నవీన్, మహేశ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా ఇలియాస్, అరవింద్, కార్యదర్శిగా సాయిలు ఎన్నికయ్యారు.

సర్వే పారదర్శకంగా చేపట్టాలి

- ఆర్మూర్, బోధన్ మున్సిపల్ కమిషనర్లు రాజు, వెంకట నారాయణ
- ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సిబ్బందికి శిక్షణ



బోధన్ మున్సిపల్ కార్యాలయంలో..



ఆర్మూర్‌లో అధికారులకు సర్వేపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా, పక్కాగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం ఆయన మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఎటువంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఏఏ వివరాలు ఏవిధంగా సేకరించాలో తెలిపారు. మున్సిపల్ అధికారులు శేఖర్, దత్తురెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో..

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని బల్దియా కార్యాలయంలో శనివారం మున్సిపల్ సిబ్బందికి, కౌన్సిలర్లకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై కమిషనర్ వెంకట నారాయణ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాప్‌లో పొందుపరిచిన వివరాలను, చేయవలసిన సర్వేను ప్రాజెక్టర్ ఏర్పాటు చేసి వివరించారు. సమస్యలు ఉంటె అధికారులను సంప్రదించాలని, యాప్‌లో పొందుపరిచిన వివరాలను పూర్తిచేయాలని, ఒక్క ఇల్లు వదలకుండా సిబ్బంది సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే నిర్వహించే సిబ్బందికి కౌన్సిలర్‌లు సహకరించాలన్నారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.



మెండోరాలో..

రుద్రూర్: ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని కోటగిరి తహసీల్దార్ గంగాధర్ సూచించారు. సర్వే యాప్‌పై శనివారం ఆయన ఉమ్మడి మండల జీపీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో చందర్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్కొండ: మెండోరాలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై జీపీ కార్యదర్శులకు అవగాహన సమావేశం నిర్వహించారు. యాప్ ద్వారా చేపట్టవలసిన సర్వే గురించి ఎంపీడీవో వనజ, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీకాంత్ వివరించారు.

మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణాల సీజ్

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలోగల మున్సిపల్ కాంప్లెక్స్‌లో లీజు గడువు ముగిసిన దుకాణాలను శనివారం బల్దియా అధికారులు తాళం వేసి సీజ్ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ మాట్లాడారు. బల్దియాకు ఆదాయం సమకూర్చేందుకు ప్రభుత్వం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలోగల గాంధీ పార్కు వద్ద దుకాణ సముదాయాలను నిర్మించిందని, అనంతరం టెండర్ ప్రక్రియ నిర్వహించి 25ఏళ్ల లీజు గడువుతో 26 దుకాణాలను అప్పగించిందన్నారు. గత మార్చి 31తో లీజు గడువు ముగిసిందన్నారు. గడువు ముగిసిన దుకాణ యజమానులకు సమాచారం అందించి, నోటీసులు జారీ చేసినా ఖాళీ చేయలేదని, దీంతో పోలీసుశాఖను సంప్రదించి 26 దుకాణాలను వారి పర్యవేక్షణలో సీజ్ చేశామన్నారు. మేనేజర్ ఫారూఖ్, ఆర్ఐ మిర్జా అజ్మతుల్లా బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.



బోధన్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో దుకాణాలను సీజ్ చేస్తున్న బల్దియా అధికారులు

రిజర్వాయర్ పనుల పరిశీలన



వర్ని: మండలంలోని సిద్దాపూర్ శివారులో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను శనివారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. కాంట్రాక్టర్లు పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కాంట్రాక్టర్‌కు అధికారులకు సూచించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మాక్లూర్: మండల కేంద్రంలో శనివారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రవిప్రకాష్, మాక్లూర్ విండో చైర్మన్ బూరోల్ల అశోక్, సీనియర్ నాయకులు దేగ పోశెట్టి, గంగాధర్‌గౌడ్, బి దయాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, గుండారం శేఖర్, కాశీనాథ్‌రావు, అలీం, రాజు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పీహెచ్‌సీ నిర్మాణం కోసం స్థలం..

బాల్కొండ: ముప్కాల్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరుకావడంతో భవన నిర్మాణం కోసం కావాల్సిన ప్రభుత్వ స్థలాన్ని శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ పరిశీలించారు. త్వరలోనే ఉన్నత అధికారులు నివేదిక అందిస్తామన్నారు. పోచంపాడ్ పీహెచ్‌సీ వైద్యాధికారి రాకేశ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం..

- ఘనంగా కండె రాయుడు మల్లన్న కల్యాణోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో శనివారం వీడీసీ ఆధ్వర్యంలో కండె రాయుడు మల్లన్న స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, కల్యాణం నిర్వహించారు. 15, 22 తేదీల్లో రథోత్సవం నిర్వహించనున్నట్లు వీడీసీ అధ్యక్షుడు ముత్యం వెల్లడించారు.

- భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠిపూజ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి నాగేష్‌శర్మ పురోహితులతో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, భజనలు నిర్వహించారు.



- బోధన్ పట్టణంలో..

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని వినాయక్ నగర్ కాలనీలో శనివారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు. అనంతరం స్వాములకు భిక్షను ఏర్పాటు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, సీఐ వెంకటనారాయణ దంపతుల భక్తులు పాల్గొన్నారు.

- వైభవంగా అయ్యప్ప ఆరట్టు

బాల్కొండ: మెండోరాలో శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించగా, అయ్యప్ప స్వాములు నృత్యాలు, భజన చేశారు.



- గుట్టకు చేరిన ఆదిమల్లన్న రథం

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో ఆది మల్లన్న జాతరలో భాగంగా శనివారం స్వామివారి రథాన్ని గుట్టకు తీసుకెళ్లారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిమల్లన్న కల్యాణం నిర్వహించారు. వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

నలందలో ఫ్రూట్‌డే

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలోని నలంద పాఠశాలలో శనివారం ఫ్రూట్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు రకాల పండ్ల ఆకృతులను ప్రదర్శించారు. అలాగే పండ్ల రంగుల దుస్తులతో అలరించారు.

లోటస్ పాఠశాలలో రెడ్ కలర్ డే

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లోటస్ స్మార్ట్ పాఠశాలలో శనివారం రెడ్ కలర్ డే, రెడ్‌ఫ్రూడ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెడ్ కలర్ డ్రెస్సులు వేసుకొని రెడ్ కలర్ ఫ్రుడ్స్, ఆట వస్తువులు తీసుకువచ్చి ఆనందంగా గడిపారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏవన్‌జోన్ ఏజియల్ ట్రాన్స్‌ఫార్మర్ రైతులు తమ వ్యవసాయ మోటార్ బిల్లును ఒకేసారి చెల్లించి సహరించినట్లు విద్యుత్ శాఖ అధికారులు శనివారం తెలిపారు. రైతులను అధికారులు అభినంధించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



రెంజల్(బోధన్)/వర్ని/రుద్రూర్: రెంజల్, ఉమ్మడి వర్ని, కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల్లో పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.

ది బెస్ట్ స్కూల్‌గా లిల్లీపుట్ పాఠశాల



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాల ఆర్మూర్ పరిధిలో ది బెస్ట్ స్కూల్‌గా ఎంపికైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈటీటెక్ సంస్థ లిల్లిపుట్ పాఠశాలను ది బెస్ట్ స్కూల్‌గా ఎంపిక చేస్తూ పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణకు అవార్డును అందజేశారు.

నేడు రుద్రూర్‌కు బాన్సువాడ ఎమ్మెల్యే రాక

రుద్రూర్: మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట అరుణ్‌కుమార్ తెలిపారు. రుద్రూర్ పీహెచ్‌సీలో 108 అంబులెన్స్‌ను రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆయన ప్రారంభిస్తారని తెలిపారు.

రేపు బోధన్‌కు మెదక్ బిషప్ రాక

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి సోమవారం మెదక్ బిషప్ రుబెన్ మార్క్ హాజరు కానున్నట్లు పాస్టరెట్ స్టీవర్డ్ జ్యోతిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారని వెల్లడించారు.

జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ



పెర్కిట్/బోధన్/రెంజల్/వేల్పూర్: జిల్లాకేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు అప్రమత్తమయ్యే అలారంను రూపొందించగా, పలువురి మన్ననలు పొందారు. రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాడిఫైడ్ వాకర్ తయారు చేసి సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి ప్రథమ బహుమతి పొందారు. వేల్పూర్ మండలం కుకునూర్ విద్యార్థి ప్రణీత రూపొందించిన సోలార్ పలకతో ధాన్యాన్ని ఆరబెట్టే యంత్రం రాష్ట్రస్థాయి వైజ్ఞానికి ప్రదర్శనకు ఎంపికైనట్లు హెచ్‌ఎం హరిచరణ్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు అధికారులు ప్రశంసాపత్రాలను అందజేశారు.

దేశంలో అతిపెద్ద రుణమాఫీ కాంగ్రెస్ ఘనత



మోర్తాడ్‌లో మాట్లాడుతున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌రెడ్డి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- కొనసాగుతున్న ప్రజాపాలన విజయోత్సవాలు

మోర్తాడ్(బాల్కొండ): దేశంలో అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. 25 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ తమ ప్రభుత్వం చేసిందన్నారు. త్వరలోనే రూ.2లక్షలకు పైగా ఉన్న రుణాల మాఫీ జరుగుతుందని హామీ ఇచ్చారు. మోర్తాడ్‌లో శనివారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చి నిరుద్యోగుల ఆశలు తీర్చామన్నారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి మాట్లాడుతూ..తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా కృంగిపోలేదని ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం



సులేమాన్‌నగర్‌లో క్రీడాకారులతో అధికారులు



రెంజల్ మండల కేంద్రంలో..



హాసకొత్తూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శనివారం సీఎం కప్ గ్రామస్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో క్రీడాపోటీలను స్థానిక మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. గ్రామస్థాయిలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలను నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం ఏర్పడుతుందన్నారు. రెండు రోజుల పాటు గ్రామస్థాయిలో, 10 నుంచి 12వరకు మండల స్థాయిలో, 16నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో క్రీడలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపాలి



పోలింగ్‌బూత్‌ల జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

మోర్తాడ్: గ్రామ పంచాయతీ పోలింగ్ బూత్‌లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12వరకు వెల్లడించాలని ఏర్గట్ల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వారు పోలింగ్ బూత్‌ల జాబితాలను ప్రదర్శించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను కలెక్టర్ ఆమోదం కోసం ఈనెల 17న పంపించనున్నట్లు వెల్లడించారు.

మెండోరా మండలంలో..



బాల్కొండ: మెండోరా మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో, మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించారు. ఏమైన తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీవో వనజ, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

మోర్తాడ్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించి, ఖాళీ పోస్టులను భర్తీచేసి మెరుగైన వైద్య సేవలను అందించాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అనీస్ డిమాండ్ చేశారు. మోర్తాడ్‌లోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిని వారు శనివారం సందర్శించారు. డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది సరిగా లేకపోవడంతో రోగులకు వైద్యసేవలు అందుబాటులో లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలన్నారు. నాయకులు సత్తెక్క, జమున, నర్సక్క, రమ, గంగామణి, దయాల్ సింగ్, హరీష్, కిషన్, అరవింద్ పాల్గొన్నారు.



వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-2 -	పుష్ప-2(తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-3 -	పుష్ప-2(తెలుగు) - 9.30 1.35 5.40 9.45
స్క్రీన్-4 -	పుష్ప-2(తెలుగు) -2.05 6.10

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	72,705		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800